22107 8601

# ప్రబోధ 15

మనసను ఆయుధంబు ఒక్క మానవునకే యిచ్చె తొల్లి యీ
మనసును శిక్షలో నిలుపు మానవుడే విజయుండు భూమిపై
మనసుకు దాసుడై మనుజ మాత్రు డెవండును శాంతిసౌఖ్యముల్
కనుగొన జూచినట్లు వినిపింపగ గల్గడు స్వప్నమందునన్.

ఇంద్రియములతో కూడిన యీ పాంచభౌతిక శరీరము మనసు కంటె వేరు కాదు. మనసు తనయొక్క విలాసార్థమై యేర్పరచుకొన్న భవనమే యీ శరీరము. ఈ శరీరము మనసుకు కవచము వంటిది. ప్రతిదేహమునకు యీ మనసే ఆధారము. యీ మనసే కారణము. నీరు లేని పంట యేవిధముగా అస్తిత్వము మిథ్యాస్వరూపమై యుండునో అటులనే మనసు లేని మానవత్వము మానవస్థితి యీవిధమైన అస్తిత్వముతో కూడి వుంటుంది. మనసే లోకవ్యాపారములకు, కార్యకలాపములకు, విలాపములకును మూలాధారము. ఇందులో ఉపాధ్యాయుడు లేని బడి, దేవుడు లేని గుడి, కరెంటు లేని వైరు నీరు లేని పైరు ఏ విధముగా నిరర్థకమో మనసు లేని మానవుడు కూడను మరణించిన జీవితమే. కనుక యిట్టి మనసుతో కూడినట్టి మానవత్వమును దివ్యత్వముగా మార్చుకొనవలెనన్న మానవుని ప్రయత్నము కూడను అత్యవసరము

కానీ సర్వసామాన్యముగా మానవుడు తన శరీరమునందు బంధింపబడినదిగా భావిస్తున్నాడు. కనుకనే యీ పాంచభౌతికమైన శరీరము యొక్క క్షేమమునకై తన కాలమును తన కర్మను కూడను వుపయోగపరచుకుంటున్నాడు. దేహమే సత్యము నిత్యమని విశ్వసించి దాని నిమిత్తమై అనేక విధములైన ప్రయత్నములు సలుపుతున్నాడు. ఇట్టివాడు కేవలము అన్నమయ ప్రాణమునే ఆశ్రయించి తన జీవితమును నిరర్థకము చేసుకొనుచున్నాడు. బుద్ధి అను విజ్ఞానమయమును ఆశ్రయించి ఆ విజ్ఞానమయము చేత మనోమయమును జయించినవాడే విజ్ఞుడు కాగలడు. అతనే ప్రజ్ఞావంతుడు. ఈ ప్రజ్ఞాన తత్త్వమనేది సత్సంకల్పముల చేతనే యేర్పడుతుంది. సత్సంకల్పము తే మానవునికి ప్రధానమైన ఆస్తి. ఈ సత్సంకల్పములు సామాన్యమైనవి కాదు. ఇవి చాలా బలమైనవి. చాలా పవిత్రమైనవి. చాలా దివ్యమైనవి. భవ్యమైనవి. నవ్యమైనవి. వీటిని మనము యేవిధముగా వుపయోగించుకుందుమో ఆవిధమైన ఫలితమును అందిస్తుంది. ఇలాంటి సత్సంకల్పములు సమయమును పురస్కరించుకొని సత్సంగములచేత యివి అభివృద్ధి పొందుతూ వుంటాయి.

221078602

మనసనగా కేవలము తెల్లని కాగితము వంటిది మాత్రమే కాదు. అనేక జన్మల యొక్క సంస్కారములను కర్మల యొక్క ముద్రలను కూడి వుంటుంటాడి యీ మనసు. ఇది ఆత్మ యొక్క ప్రతిబింబముగా నిరుపిస్తూ వుంటుంది. మనకు యీలోకములో చాలా అధికమైన ఆస్తి యమనగా యీ ఆత్మతత్వమే. The richest wealth is Atmam అన్నారు. ఇట్టి ఆత్మతత్వాన్ని మనము గుర్తించటము చాలా కష్టము. ఆత్మ + మనసు = మానవ అన్నారు. మనిషి - మైండ్ = ఆత్మ అన్నారు. కనుక మనసే రెండింటికిని మూలకారణము. ఈ రెండింటికి మాత్రమ కాదు, సృష్టికే మూలకారణము మనసు. సర్వస్వమునకు మూలకారణము మనస్సే. కనుక మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః అన్నారు. ఈ స్థితిగతులకు యేమాత్రము కూడను యిది లొంగదు. ఎట్టి పరిస్థితులందైన కూడను మానవుని యందు సత్సంకల్పమే వుండిన అతని యొక్క జీవితము దివ్యమైన జీవితముగా వుంటుంటాడి. కనుక ప్రతి మానవుని యందు కూడను సత్సంకల్పములనే దానిని విచారించి, దాని యొక్క విషయమును గుర్తించుకొని వర్తించటము అత్యవసరము.

ప్రతి మానవుడు సంకల్పము యొక్క శాసనమును దాని యొక్క పనులను చూచూ విశాలమైన భావముతో విచారించవలసి వస్తుంది. ఇట్టి సత్సంకల్పమునకు సత్సంగము అవసరము. ఈ సత్సంగము చేత తనకు పూర్వము వుండిన దుస్సంకల్పములను దూరము చేసి సత్సంకల్పములను ప్రోత్సహింపచేస్తాయి. అనేక గ్రంథములందు అనేక ఆదర్శములను అనేక ఉపమానములతో కూడ బోధిస్తు వస్తున్నాయి. రత్నాకరుడు ఒక హంతకుడు. బాటసారులను అనేక విధములుగా హింసించి, వారిద్వారా అపహరించిన ధనమును తన కుటుంబ పోషణార్థమై వినియోగించుకొనే వాడు. అట్టి రత్నాకరుడు సప్త ఋషుల యొక్క సంపర్కము చేత తన యొక్క దుర్భావములను, దుశ్చింతలను దూరము చేసుకొని తద్వారా ఆదికవియైన వాల్మీకిగా మారుతూ వచ్చాడు. సప్తఋషులు కూడను వాల్మీకిని శ్లోకదాతయని, లోకదాత భగవంతుడని బోధిస్తూ వచ్చారు.

ఇంక బుద్ధుని కాలము నందు కూడను అంగుళీమాల. ఇతను మహా దుర్మార్గుడు. ఇతను కూడను యీ రత్నాకరుని వలె బాటసారులను హింసించి వారి ద్వారా అనేక రకములైన ధనమును ప్రోగు చేసుకొని, యింత మాత్రముతో వారిని వదలక వారి అంగుష్టములను కత్తిరించి వాటిని హారముగా ధరించేవాడు. క్రూరుడు. కానీ అట్టి క్రూరుడైన అంగుళీమాల బుద్ధుని యొక్క సంపర్కము చేత తాను సాధకునిగా మారి

221078603

పోయాడు. జగాయి, మాదాయి అనేవారు మరాక తెగకు సంబంధించినవారు. వారు కూడను యిట్టి క్రూరత్వము చేత జీవించుచూ వచ్చేవారు. చైతన్యుని యొక్క సంపర్కము చేత వారు పరమ భక్తులుగా మారి వారు భజనలయందు, నృత్యమునందే వారి కాలమును అంకితము చేసుకుంటూ వచ్చారు.

ఈ విధముగా యుగయుగములందు కూడను సత్పురుషులయొక్క సంపర్కము చేత వారియందున్న దుర్భావములను, దురాలోచనలను, దుర్గుణములను దూరముగా వించుకొని, సద్భావములను, సత్ చింతనలను, సత్ప్రవర్తనలను అభివృద్ధి పరచుకుంటూ వచ్చారు. కనుక యీ సత్సంకల్పములకు మూలకారణము సత్సంగము యొక్క ప్రభావమే. కేవలము ఎప్పుడో ఏ చరిత్రయందో వ్రాసిన ఆధారము కాదు. ఎట్టి స్థితిగతులయందు కూడను సత్సంకల్పములనేవి యే నాటికైననూ పూర్ణస్వరూపాన్ని పొందుతాయి.

తమిళ రాజ్యము లోపల ఏభై సంవత్సరములకు పూర్వము ఒక బీదకుటుంబము బ్రాహ్మణులు వుంటుండేవారు. ఆ సమయములో యీ బీద కుటుంబములో వుండినవారికి ఒక కుమారుడు కలిగాడు. ఆ పిల్లవాడు పెరుగుతూ పెరుగుతూ రాగా ఆ సమయములోపల గాంధీ మహాత్ముని యొక్క సత్యాగ్రహమును, తాను యీ భారత దేశము యొక్క దాసత్వాన్ని దూరము చేయాలనే ప్రచారము చాలా అధికముగా వుండేది. అతను బారిష్టరు అనేది వారికి తెలియక యేదో లాయరు చదివినాడుట, యీ లాయరుగా చదివి దేశము యొక్క దాసత్వాన్ని యీ విధముగా దూరము చేయటానికి కంకణము కట్టుకున్న మహా పుణ్యాత్ముడని పల్లెలలో వింటూ వచ్చారు. ఒక నాడు తల్లి కుమారుని దగ్గర వుంచుకొని యేదో కథలు చెబుతున్న సమయములో నాయనా నీవు కూడను గాంధీవలె లాయరు చదివి మన బీదవారి బాధలనంతా తప్పించటానికి తగిన ప్రయత్నము చెయ్యాలి. మహాధర్మాత్ముడు కావాలి. మహాన్యాయపరుడు కావాలి. అని అనింది. ఆ నాటి నుండి యీ పిల్లవాడు తల్లి యొక్క మాటలను తన హృదయమునందు చేర్చుకొని నేను యే నాటికైననూ లాయరు కావాలి, బీదవారి సమస్యలు తీర్చాలి, వారికి సేవలు చెయ్యాలనే సత్సంకల్పాన్ని అభివృద్ధి పరచుకుంటూ వచ్చాడు. ఈ పిల్లవాడు యీ సత్సంకల్పములను పోషించుకుంటూ కష్టములు పడి యేదో ఒక విధముగా యీ బి.ఎల్. లో చేరాడు. కాని అతని యింటి యందు దీపములు లేవు. వీధి దీపములలో కూర్చుని తన పరీక్షలంతా, అనేక రకములుగా శ్రమపడి చదువుతూ వచ్చాడు. తన జీవితములో అనేక దినములు పస్తు

వుండేవాడు పాపం. అతనిస్థితిగతులు చూస్తే చాలా దీనముగా వుండేవి. రేపటి దినము పరీక్ష అనగా వీధి దీపము ముందు కూర్చొని చదువుకుంటూ వున్నాడు కాని నిద్రవచ్చింది అయ్యో యీనాడు నిద్రపోకుండా చదవాలనుకున్నానే కాని నిద్రవచ్చిందని ఒక టీ, కాఫీ నైనా త్రాగుదామంటే తన చేతిలో కాసులేదు. ఈనాటివలె కాఫీకప్పు ఒక రూపాయి, రెండు రూపాయలు కాదు. ఆనాడు ఒక పైసా. ఆపైసా కూడను అతని దగ్గరలేదు. కుళాయి దగ్గరకు పోయాడు. కొన్ని నీళ్ళు త్రాగాడు. ముఖము తుడుచుకున్నాడు. తిరిగి వీధి దీపము వద్దకు వచ్చి కూర్చున్నాడు. ఈ విధముగా శ్రమపడి తన పరీక్షలోపల చక్కగా వుత్తీర్ణుడయ్యాడు. కాని తన యొక్క సత్సంకల్పము మాత్రము ఏక్షణమూ తాను యేమాత్రము మరువకుండ జ్ఞప్తికి తెస్తుండాడి. ఏదో చిన్న చిన్న లాయర్లతో చేరి తాను కూడను కోర్టుకు పోవటము వారితో నేర్చుకోవలసిన విషయములనంతా నేర్చుకోటము యీవిధముగా కొంతకాలము గడపుతూ వచ్చాడు. అయితే యితనికి భగవంతునిపై చాలా విశ్వాసము. నాకు కష్టములు కాని సుఖములుగాని యేమి వచ్చినప్పటికిని భగవంతుడు నామంచికోసమే యిస్తాడు అనే భావము అతనిలో దీర్ఘముగా వుండేది. తన మిత్రులెవరైనా యితని పరిస్థితి చూచి 'అయ్యో ఏమి నీకీ దుర్గతి పట్టిందే. భగవంతుని దయలేదా?' అంటే తాను చెప్పేవాడు 'God does everything for our good'. ఇంత విశ్వాసముతోపాటు ఆసత్సంకల్పము చేత అతని యొక్క జీవితము ఒక గొప్ప మార్పుకు వచ్చింది. స్వతంత్రము వచ్చిన తక్షణమే మద్రాసు హైకోర్టునకు ప్రధాన న్యాయాధిపతిగా యితనిని నియమించారు. ఇతని యొక్క ప్రవర్తన, సరైన నీతి నిజాయతీలను గుర్తించుకుంటూ వచ్చారు అధికారులు. అతనే ముత్తుస్వామి అయ్యర్. ఈ ముత్తుస్వామి యొక్క స్థితిగతులు మొదట యేవిధముగా వుండేది. ఈ సత్సంకల్పముల యొక్క ప్రభావము చేతను, యితని యొక్క దైవ విశ్వాసము చేతను తలవని తలంపుగా హైకోర్టు ప్రధాన న్యాయాధిపతిగా నియమించటమనేది కలలోని వార్తగా వుంటుండాడి. ఈ విధముగా భక్తి దానికితోడు సత్సంకల్పము వుండినప్పుడు యెంతటి దీనినైనా సాధించటానికి తగిన అర్హులమవుతాము.

ఇదే విధముగా విదేశములందు కూడను బజారులలో బూట్సునంతా పాలిష్ వేస్తూ, న్యూస్ పేపర్లు అమ్ముకుంటూ, హోటలు లోపల తట్టలు కడుగుతూ వుండే వ్యక్తులు వారి యొక్క సంకల్పముల చేత, సత్సంకల్పములు వారియందు అభివృద్ధి గావించుకోటం చేత వారు గొప్ప ధనికులుగా మారుతూ వచ్చారు. గొప్ప విద్వాంసులుగా కూడను మారారు. వారి జీవితాన్నంతను కూడను సత్ప్రవర్తన చేతను సత్కార్యముల చేతను సార్థకము గావించుకొన్నారు. ఇంగ్లాండు లోపల కవర్లపైన

ఎడ్రసులు వ్రాసి యిస్తూ జీవిస్తూ వచ్చేవాడు ఒకవ్యక్తి. దానికి ఏదోకొన్ని నయాపైసల వంటివి ఆనాడు షిల్లింగులు దానిలోనే తన కడుపును నింపుకుంటూ, ఒకరోజు పస్తుపడుకుంటూ యీవిధముగా కాలము గడుపుతూ వచ్చాడు. ఆకవర్లు వ్రాసి యిచ్చే సమయములో దైవము నిన్ను ఆశీర్వదించుగాక అని చెప్పేవాడు. ఇంతే కాకుండా మరికొంత కాలములోపల చిన్న పిల్లలకు tution చెప్పేవాడు. ఆపిల్లలను యింటికి పంపించే సమయములో వారిని కూడను యీవిధముగనే ఆశీర్వదించి పంపించేవాడు. God bless you అనేవాడు. తన సంకల్పములు కూడను ఏనాటికైనా నాకొవిధముగనే జీవితము వుండదు, ముందుకు భగవంతుడు నాకు ఉన్నతమైన, వుత్తమమైన స్థానములో చేర్చి నాచేత సేవలు చేయించగలడు అనే గాఢమైన సత్సంకల్పము కూడను వుండేది. తాను ట్యూషన్ చెప్పే పిల్లలకంతా కూడను Trust in God అని మొట్టమొదట చెప్పేవాడు. ఇంతటి గాఢమైన విశ్వాసము కలిగిన వ్యక్తి. అలాంటి వాడు తిరిగి తాను సంకల్పించినట్లుగానే ఒకానొక దినము British Prime minister గా అయ్యాడు. అతనే James Macdonald. ఈ Macdonald కవర్లపైన ఎడ్రసులు రాస్తూ వుండేవాడు. ప్రైమినిష్టరు కావటానికి ఎటువంటి ప్రాప్తి వుండాలి. ఎటువంటి దైవానుగ్రహము వుండాలి. ఎలాంటి సత్సంకల్పము వుండాలి. కనుక దైవవిశ్వాసము, మనిషి యొక్క సత్సంకల్పము రెండు చేరినప్పుడు నెగటివ్ పాజిటివ్‌గా వుంటుంది తద్వారా ఎంతైనా ఫలితాన్ని మనము సంపాదించుకోవచ్చు.

మానవుని యొక్క స్థితిగతులను యేమాత్రము కూడను మనము విచారించటమే లేదు. మానవుడు దేహనిర్మాణమునందు మాత్రమే కాకుండా మేధాశక్తియందు కూడను పుడమియందుగల జీవరాసులన్నింటికంటె కూడను చాలా శ్రేష్టమైనవాడు. తాను సంకల్పిస్తే తనకు చేతకానిది యేమాత్రము కూడను లేదు. వుండదు. సంకల్పమాత్రముచేత విశ్వాన్నే తన వశము గావించుకోగలడు. కాని ప్రాకృతికముగా మానవుడు చాలా దుర్బలుడు. అతని యొక్క జీవితము ఒక అవధిలో వుండేటువంటిది. పరిమితిలో కూడినది. ఎంత మేధావి అయినప్పటికి తాను తనయొక్క జీవితము ఒక పరిమితిలో వుండినదనే విషయము మరువకూడదు. ఈ పరిమితమైన జీవితమందే తనయొక్క పవిత్రమైన మేధాశక్తిని వుపయోగపెట్టి తగిన ఆదర్శవంతుడుగా మారాలి. ఈ పరిమితముతో కూడిన యీ జీవితమునందే తనయొక్క మేధాశక్తిని వుపయోగపెట్టకున్న యీమేధాశక్తి నిరుపయోగమై పోతుంది. ఈనాడు మేధాశక్తిని మనము దుర్వినియోగపరుస్తున్నాము. సక్రమమైన మార్గములో ప్రవేశపెట్టటంలేదు. సరైన రీతిగా దానిని అర్థము చేసుకోటంలేదు. ఏదో తెలివితేటలు కలవని తాము ఒకవిధమైన

221078606

అపమార్గములో దీనిని ప్రవేశ పెడుతున్నాడు. కారణము అతనియందు సత్సంకల్పములు లేక పోవటమే. ఈ సత్సంకల్పముల యొక్క ప్రభావము చాలా వున్నతమైనది. కేవలము స్వార్థము, స్వప్రయోజన నిమిత్తమై యీ మేధాశక్తిని వుపయోగ పెడుతున్నాడు మానవుడు. కనుకనే తనకు మేధాశక్తి వుండినప్పటికిని దానికి తగిన ప్రయోజనమును, పవిత్రతను మానవుడు అందించలేక పోతున్నాడు. స్వార్థము, స్వప్రయోజనము మితిమీరిపోవుటచేత తనయొక్క చేష్టలన్నియు కూడను అపమార్గములను అనుభవిస్తున్నాయి. అనుసరిస్తున్నాయి. ఈనాటి ప్రతి మానవుని అడుగు ధర్మము తప్పుచున్నది. ప్రతీ ఆచరణాక్రియా రూప శూన్యమై పోతున్నది. ప్రతి ఆలోచనలోను దూరదృష్టి నశించి పోతున్నది. ప్రతీ ఆశ దురాశగా మారుతుండాది. తన చూపులు ప్రేమరహితము అవుతున్నాయి. తనయొక్క వాక్కు సత్యమునకు దూరమవుతున్నాది. నైతిక విలువలు దినదినమునకు దిగజారిపోతుండాది. కేవలము కులమత ద్వేషములు రెచ్చగొడుతున్నాయి. ప్రాంతీయ దురభిమానములు, బంధుప్రీతి యివి కేవలము మారణాస్త్రములుగా మారుతున్నాయి. మానవుని యందు వుండిన చైతన్యము చల్లబడుతూ వుండాది. డంబము, ద్వేషము, అసూయ యివి కేవలము అవధి తప్పి స్వేచ్ఛా విహారము సలుపుతున్నాయి. పాపభీతికి బదులు పాపప్రీతిగా మారుతుండాది. ఆధ్యాత్మికమన్న హాస్యాస్పదముగా చూస్తున్నారు. దీనికి కారణమేమిటి? మానవుడు కేవలము లౌకికమును, భౌతికమునే ఆశించి, వాటినే విశ్వసించి నీతి నిజాయితీలను కోల్పోటమే. మనసు యొక్క దివ్యత్వమైన ఆత్మశక్తిని కూడను తాను గుర్తించుకోలేక పోవటమే దుస్సంకల్పముల యొక్క ప్రభావమే. దురాశల యొక్క చేష్టలే. మానవుడు మానవునే చంపుకునే పరిస్థితికి యీనాడు దిగజారిపోయింది. మానవునికి మానవునికి మధ్య పచ్చగడ్డి వేసినా కూడను భగ్గుమని మండే పరిస్థితిలో వుంటుండాది. ఈ ద్వేషములకు మూలకారణమేమిటి? సంకల్పములు సరైనవి కాకపోవటమే.

కనుక మానవుడు సత్సంకల్పములను పోషించుకోటానికి ప్రయత్నించాలి. ప్రభావశీలమైన ప్రాణశక్తితో యిచ్ఛాశక్తి కూడినప్పుడే యీ సంకల్పముల యొక్క ప్రభావము సరైన స్థితిలో రూపొందుతుంది. ఇచ్ఛాశక్తి పెరిగినప్పుడే నిర్ణయశక్తి, మేధాశక్తి, విచక్షణా శక్తి, గ్రహణా శక్తి, వాక్ శక్తి, ఆలోచనా శక్తి, వృవ శక్తి యీ సప్త శక్తులు కూడను యీ యిచ్ఛాశక్తిలో లీనమై వుంటున్నాయి. ఈ యిచ్ఛాశక్తి యీ అన్ని శక్తుల లోపల అన్ని ఆశల లోపల రాజువంటిది. ఈ యిచ్ఛాశక్తి పెరగవలెనన్న మనము యేమి చెయ్యాలి? కోరికలు తగ్గించుకోవాలి. ఒక చిన్న ఉదాహ

221078607

రణము. ఒక వ్యక్తికి నేను సిగరట్టు తాగాలి అని యిష్టమవుతుంది. లేక ఒక కాఫీ తాగాలి మద్యపానము చేయాలి అని. ఇలాంటి ఆశలు వుండినప్పుడు వాటిని మనము విసర్జించి ఆ ఆశలను మనము అదుపులో పెట్టుకున్నప్పుడు, వాటిపైన ప్రసరించుచున్న శక్తి యిచ్ఛాశక్తిలో లీనమైపోతుంది. ప్రతి మానవునికి ఒక యిరవై, ముప్పై కోరికలున్నాయనుకోండి. ఈ కోరికలు ఎన్ని తగ్గించుకుంటే, ఆ కోరికలపైన ప్రసరిస్తున్న శక్తి యిచ్ఛాశక్తిలో లీనమై యిచ్ఛాశక్తిని బలపరుస్తుంది. కనుక యీవిధముగా యిచ్ఛాశక్తిని అభివృద్ధి గావించుకుంటే ఇంద్రుడిగా కూడను మారవచ్చు. తాను సంకల్పించుచున్న దానిని విజయము చేయించవచ్చు. సర్వ విజయములకు కూడను యీ యిచ్ఛాశక్తియే కారణము. కనుకనే యిట్టి రహస్యమును గుర్తించుకున్న ప్రాచీన ఋషులందరు కూడను తాము వైరాగ్యమనే పేరుతో సర్వ ఆశలను, సర్వ కోరికలను అదుపులో పెడుతూ వచ్చారు. కోరికలు యెంత తగ్గితే యిచ్ఛాశక్తి అంత పెరుగుతుంది. కనుక మన వాంఛలను క్రమక్రమేణా తగ్గించుకోటానికి ప్రయత్నించాలి.

ఈ ఇచ్ఛాశక్తిని మనము దైవము వైపుకు మరల్చాలి. ఇచ్ఛాశక్తి వుండి కూడను మనము దైవము దైవము వైపు మరల్చకున్న యీ యిచ్ఛాశక్తి నిరుపయోగమవుతుంది. ప్రతి వ్యక్తి కూడను ఒక instrument ఒక పనిముట్టుగా మనము అనుకుంటున్నాము. అయితే యీ పనిముట్టు కూడను ఆ పనికి తగినటువంటిదిగా వుండాలి. దానిని వుపయోగపెట్టే వ్యక్తి మంచి బలశాలి అయినప్పటికి ఆ గడ్డపార యందు సూటిదనమే లేకపోతే యీ బలము కూడను నిరుపయోగమవుతుంది. ఆ పనిముట్టు కూడను బలమైనదిగను, చాలా సూటియైనదిగను వుంటుండాలి. అప్పుడే తన బలము కూడను సద్వినియోగమవుతుంది. మానవుని యందు యెంత బలము వుండినప్పటికి ఆ పనిముట్టు వుండవలసిన రీతిగా వుండకుండా పోయిన యీ పనిముట్టుతో యేమాత్రము కూడను పని జరపలేడు. అదేవిధముగా యిచ్ఛాశక్తి చాలా బలవత్తరమైనది అయినప్పటికిని తనయొక్క భావములు భగవద్భావములుగా మారకుండిన యీ యిచ్ఛాశక్తి నిరుపయోగమవుతుంది. కనుక మనము యిచ్ఛాశక్తితో పాటు క్రియాశక్తిని, క్రియాశక్తితో పాటు జ్ఞానశక్తిని పోషించుకోవాలి. ఈ విధమైన రీతిగా సత్సంకల్పములు మనము అభివృద్ధి పరచుకున్నప్పుడు మనము సాధించలేనిది యేమాత్రము యీ లోకములో వుండదు. సర్వమును సాధించవచ్చు. కనుక మనయందు వున్న యిచ్ఛాశక్తిని సత్సంకల్పములుగా మార్చుకోవాలి. సంకల్పముల యొక్క ప్రభావము మనిషి చచ్చినప్పటికి సంకల్పములు చచ్చేవి కావు. ఇవి అమరత్వమైనవి. అమృతత్వమైనవి. కనుక సంకల్పములు

221078608

సరైన సంకల్పములుగా మనము పోషించుకోవాలి. ఈసంకల్పముల చేతనే మానవత్వమును పవిత్రము గావించుకోవాలి.

ఈ మానవత్వములో ప్రధానముగా వున్న జీవతత్వమే యీ మనసు. మనిషి అనగా మనసే. మనస్సనగా సంకల్పముల యొక్క చేరికనే. సంకల్పము లనగా నిత్యము మనము అనుభవించే పరిణామమే. కనుక జీవితమంతయు యీ సంకల్పముల చేత నిండి వుంటుంది. ఈ సంకల్పములు సక్రమమైనవి కాక ఎన్నివిధము లైన సాధనలు చేసినప్పటికి నిరుపయోగమంటే. అన్నింటికిని భగవద్విశ్వాసము అత్యవ సరము. భగవద్విశ్వాసము లేక ఎన్నిగ్రంధములు చదివినప్పటికి, ఉపనిషత్తుల యొక్క భావాన్ని మనము అర్థము చేసుకున్నప్పటికి, గీతా భావమును గ్రోలినప్పటికి, బ్రహ్మసూ త్రములు మ్రింగినప్పటికి, జపధ్యానములు సల్పినప్పటికి యివి కేవలము దేహముతో ఆచరించే డ్రిల్లు వంటివి. ఇవంతా కూడను కేవలము exercise వంటివి. ఈ physical exercise వల్ల దేహభ్రాంతి మరింత అధికమవవచ్చు. కనుక యీదేహముతో బాటు మన యందున్న భావములు కూడను పరిశుద్ధము గావించుకోవాలి. ఇది కేవలము ఒక భగ విశ్వాసము తో తప్ప మరొక దానితో యిది శుభ్రము కానేరదు.

నమ్మికమను రెండు నయనంబు లేని
అంధులైరి మను జులవని యందు
తాము చూడ కున్న దైవంబు లేడకో
తనకు లేడు గాని మనకు లేడ!

కనుక మన విశ్వాసము మనము అభివృద్ధి పరచుకోవాలి. దైవమే లేకుండిన యీ ప్రకృతి యొక్క చిత్రవిచిత్రములంతా ఎవరు చేయగలుగుతున్నారు. లక్షలాది నక్షత్రములంతా వుండినప్పటికి నేలరాలకుండా వుంటున్నాయి. లోకాల చీకట్లన్నీ కూడను పారమార్చే నిమిత్తమై సూర్యచంద్రాదులను దీపములుగాపెట్టుకొని త్రిప్పుచున్నాడు. ఇరుసు లేకుం డానే యీ పృథ్వి అనే చక్రము తిరుగుతూ వుండాది. ఏ జీత భత్యము అందుకోకుండా ప్రజలకంతా చక్కని గాలి వీస్తున్నాది. అనంతమైన ఆకాశము నేలరాలకుండా ఆపివుం టుండేది ఎవరి వల్ల. ఈ సృష్టి యొక్క చిత్రవిచిత్రములంతా కూడను ఎవరు చేయ కలు గుతున్నారు. మానవాతీతమైన, దివ్యమైన అనుభూతులు ఎవరు అందిస్తున్నారు. అన్నింటి ని తెరచాటునుండి తెరముందు ప్రజనుంచి తానే ఆడిస్తున్నాడు. కనిపించనిదే కను పిస్తున్న జగత్తును తిని పిస్తున్నాది. అదే దివ్యశక్తి. అదే దైవశక్తి. అదే సత్యశక్తి. అదే ధర్మశక్తి. అదే ధర్మోరక్షతి రక్షితః. ఆ ధర్మాన్ని రక్షించే నిమిత్తమై మనము సత్సంక

ల్పములను పోషించుకోవాలి. ఈ సత్సంకల్పముతో మనయందు లేకుండిన ధర్మయేవ హతో హంతి. ధర్మమును మనము హతము చేస్తాము కాని ధర్మము మనలను హతము చేస్తుంది

ఈనాడు పవిత్రమైన గురుపూర్ణిమ. ఈ గురుపూర్ణిమ విషయము గోకాక్ చక్కగా అర్థమయ్యే రీతిగా మనకు చెప్పాడు. ఏవో కొన్ని విధములైన గ్రంథముల వల్లను, ఉపదేశముల వల్లను మానవునియందున్న అజ్ఞానమనే అంధకారము దూరము చేసుకొని ప్రజ్ఞానమనే ప్రకాశవంతమైన జ్యోతిని వెలిగించుకోటము. అయితే ఏదో ఒక గురువును ఆధారముగా తీసుకొని, అతని సుబోధల చేత మనము వున్నత స్థాయికి చేరుతామనే విశ్వాసము భారతీయులది. ఇక్కడ గురువులు అనేకమంది వుంటున్నారు. శాస్త్ర సమ్మతమైన గురువులు ఎనిమిది మంది. బోధగురువు, వేదగురువు, నిహిత గురువు, కామ్యగురువు, వాచక గురువు, సూచక గురువు, కారణ గురువు, విహిత గురువు. ఈ ఎనిమిది మంది గురువులు వుంటున్నారు. బోధ గురువు కేవలము శాస్త్రార్థమును మాత్రమే బోధించి దానియొక్క నిబంధనలు తగిన రీతిగా ఆచరించటానికి వుత్సాహ ప్రోత్సాహముల నందించే వాడు. వేదగురువనగా తత్వార్థాన్ని బోధించి, తత్వదర్శనములను గావించి, తన మనస్సును దైవము వైపు మార్చేవాడు. నిహిత గురువు అనేక విధములైన సందేహములను రూపుమాపి మనస్సును పరిశుద్ధము గావించి చిత్తశుద్ధి చే తన ఆత్మ తత్వాన్ని గుర్తింప జేసేవాడు. నిషిద్ధగురువు కొన్ని కామ్యకర్మలను బోధించి యిహ పరములందు మోదము నందించేవాడు. కామ్యగురువు పుణ్యకార్యములను ఆచరింప జేసి తద్వారా యిహపరములనందు సుఖము నందించేవాడు. సూచక గురువు శమదమాది సత్సంపత్తిని బోధించి మానవుని యొక్క యింద్రియాలు నిగ్రహింప జేసేవాడు. ఇంక వాచక గురువు. ఇతను యోగ తత్వమును బోధించి దివ్యత్వమైన ఆత్మ తత్వమును అనుభవింప జేసేవాడు. కారణ గురువు జీవబ్రహ్మైక్యాను సంధానము కలిగింప జేసేవాడు. కనుక కారణ గురువే ప్రధానమైన గురువు. జీవ తత్వాన్ని దైవ తత్వముగా మార్చగలిగే వాడు. ఈ రెండింటి యొక్క సంబంధము బింబ ప్రతిబింబముల యొక్క సంబంధమని బోధించేవాడు. జీవునకు, దేవునకు భేదము లేదని నిరూపించేవాడు. ఆచరణా రూపమైన ప్రబోధలు సలిపేవాడు. ప్రత్యక్ష ప్రమాణములు నిరూపించేవాడు. ఈ గురువు ఒక్క దైవము మాత్రమే. కనుక అట్టి గురువునే గురు బ్రహ్మ గురు విష్ణుః గురుదేవో మహేశ్వరః తస్మైశ్రీ గురవేనమః. అతనే బ్రహ్మ విష్ణు మహేశ్వరుడుగా భావించుకోవాలని నిరూపిస్తూ వచ్చేవాడు.

కనుక మనము లోకసంబంధమైన వారందరు కూడను

221078610

గోకాక్ చెప్పినట్లుగా కొన్ని కొన్ని విషయాలలోపల మాత్రము వారు టీచర్సు మాత్రమే గాని
వారిని గురువులని చెప్పటానికి వీలుకాదు. కనుక మనము యిలాంటి గురువులను ఆశ్రయిం
చి మనయొక్క స్వస్వరూపాన్ని మనము అనుభవించలేము. అందులో యీనాడు మరింత
విచిత్రమైన గురువులుగా తయారవుతున్నారు. చెవులో మంత్రము చెప్పటం చేతిలో
డబ్బు తీసుకోటం. ఈ మంత్రము యొక్క వ్యాపారములో మునిగిపోయారు యీ గురువు
లు. మంత్రముల చేతగాని, తంత్రముల చేతగాని యేమాత్రము కూడను మనకు దివ్య
త్వము ప్రాప్తించదు. మనసు నందు కరడుకట్టిన యీ మాలిన్యాన్ని మనము యేనాడు
పరిశుద్ధము గావించుకుందుమో అప్పుడే మనకు యీ పవిత్రమైన మంత్రప్రభావము
ప్రాప్తిస్తుంది. కనుకనే చిత్తస్యశుద్ధయే కర్మణః. మన కర్మలన్నియు చిత్తశుద్ధిని గావిం
చుకొనే నిమిత్తమై యీనాడు మనము ఆచరించవలసినదే. ఈ విధమైన విశ్వాసముతో
మనము నిత్యజీవితమును గడపాలి. ఏది చేసినా, ఏది చూచినా, ఏది చెప్పినా, ఏది
విన్నా కూడను భగవద్విశ్వాసముతో వినాలి, చెయ్యాలి, చూడాలి. సర్వము విష్ణుమయం
జగత్ సర్వం సంకల్పమయం విష్ణుమయం. కనుక విష్ణువునకు సంకల్పమునకు భేద
ము లేదు. ఈ సత్సంకల్పమే విష్ణు స్వరూపము. విష్ణువు కేవలము శంఖు చక్రగదా ధారి మా
త్రమే కాదు సర్వత్ర వ్యాపించిన చైతన్యశక్తియే విష్ణువు. లౌకికములైన పురాణముల చేత
మనము లౌకికమైన వాంఛలనే విశ్వసించి, లౌకికమైన భావములనే విశ్వసించి లౌకికము
నందే మునిగిపోతున్నాము. సర్వులయందు దైవత్వము వుంటుండాది. అది లేని దేహమే
లేదు. కనుక సర్వులయందు కూడను దైవము వున్నాడనే విశ్వాసము మనము అభివృద్ధి
గావించుకోవాలి. ఎవరిని హింసించినా, ఎవరిని బాధించినా, ఎవరికి నొప్పి కలిగించినా అది
దైవానికే కలిగించినట్లుగా మనము విశ్వసించాలి.

ఈ జగత్తులో శాంతివున్నదని అనేక విధములుగా మన
ము పోరాడుతున్నాము. శాంతి జగత్తులో లేదు. శాంతి నీయందే వుంటున్నది. ఒక
చిన్న ఉదాహరణము. మనము ఎక్కడైనా ఒక పట్టణానికి క్యాంపు వేస్తాము. పది దినాల
పని నిమిత్తమై ఒక హోటలులో ప్రవేశిస్తాము. మనము మొట్టమొదట ఏ ఆహారాన్ని భు
జిస్తామో ఆ ఆహారమునకు సంబంధించిన హోటలును మనము వెతుకుతూ వెళ్తాము.
ఒక హోటలు ముందుగా ఏదో ఒక పేరు వుంటున్నాది. బ్రాహ్మణ హోటలు అని వుంటు
న్నాది. మరొక వైపున చూచాడు. మిలట్రీ హోటలు అని వుంటుండాది. అయితే తాను
శాఖాహారి అయినప్పుడు బ్రాహ్మణ హోటలుకి ప్రవేశిస్తాడు. యీ పేరును చూసి. ఇతనేమై
నా మాంసాహారి అయితే మిలట్రీ హోటలులోకి ప్రవేశిస్తాడు. అట్లు కాకుండా పేరును

చూడకుండా మిలటరీ హోటలుకి ప్రవేశించి నాకు సాంబారు,రసం తీసుకురండి అంటే వాడు యిస్తాడా? అయ్యా యిక్కడ సాంబారు,రసం లేవు ప్రక్క హోటలుకు పొమ్మంటాడు. ఈ పొరపాటు నకు కారణమేమిటి? బోర్డు చూడకుండా ప్రవేశించటమే దీనికి కారణము అదే విధముగనే మనము యీ ప్రపంచములో ప్రవేశించేప్పుడు యీ ప్రపంచము నకు ముందున్న బోర్డును మనము చూడకుండా యీ ప్రపంచములో ప్రవేశించి శాంతి శాంతి, శాంతి అని అడుగుతున్నారు. ఎవరు వడ్డిస్తారు? అయితే ఆ బోర్డు ఎట్లా వుంది? అనిత్యం అసుఖమ్ లోకం అని బోర్డు వుంటుండాది. అనిత్యం, అసుఖం యింక శాంతి ఎక్కడ వుంది? శాంతి లేనిది యీ జగత్తు అని బోర్డు వుంటుండాది. నిజంగా ఆ బోర్డు చూచి వుంటే యీ ప్రపంచములోకి వచ్చి ఎవరైనా నాకు శాంతి కావాలని కోరతాడా! అయితే యీ శాంతి ఎక్కడ వుంటుంది? తనయందే వుంటుంది. తనయందున్న శాంతిని తాను మరచి జగత్తులో వెతకటానికి ప్రయత్నిస్తే యిది దొరకదు. శాంతికి కర్త, భర్త దైవమే. కనుక అతనిని ఆశ్రయించినప్పుడే మనకు శాంతి లభిస్తుంది. అతనిని ఆశ్రయించక మనకు శాంతి శాంతి అంటే మనకు శాంతి లభించదు. Peace ఏవిధముగా వస్తుంది. జగత్తులో అంతా pieces నే. There is no peace. వాస్తమున అణుబాంబు వుంచుకొని, అరచుచుందురు శాంతి శాంతి యని. చేతిలో వుండేది అణుబాంబు. అరిచేది శాంతి శాంతియని. ఎక్కడ వస్తుంది. భయంగా వుంటుండాది. శాంతి ఎక్కడ వస్తుంది. ఎప్పుడు యీ అణుబాంబును దూరం వేస్తామో అప్పుడే మనకు శాంతి లభిస్తుంది. కనుక జగద్భావము అనే దాన్ని మనము దూరము త్రోసినప్పుడే, దైవ భావము మనలో ప్రవేశించినప్పుడే మనకు శాంతి లభిస్తుంది. ఈ విశ్వాసాన్ని మనం యీనాడు పెంచుకోవాలి. ఈ విశ్వాసమును మనం చాటాలి.

ఈ గురు పూర్ణిమ దినము ఏ అష్టాక్షరనామమో నేను వుపదేశించటానికి పూనుకోలేదు. ఏ పంచాక్షర నామమో మీకు ఉపదేశించటానికి నేను సిద్ధముగా లేను. ఏ ఉపనిషత్తులో, ఏ భగవద్గీతనో, బ్రహ్మసూత్రములో చదవమని నేను బోధించటం లేదు. ఈ పంచాక్షరి నామము ఒకటి వున్నాది. 'దేవుడున్నాడు' యీ ఐదు అక్షరాల నామమునే మీరు ప్రధానంగా తీసుకోండి. దేవుడున్నాడు యీ విశ్వాసమును మనము నిరంతరము చింతిస్తూ, భావిస్తూ, ఆచరిస్తూ, ఆనందిస్తూ, అందిస్తూ వుంటే యింత కంటె లోకము యొక్క కళ్యాణము మరొకటి లేదు.

221078612

ఉన్నాడయా దేవుడున్నాడయా
    కన్నులకు కన్పించకున్నాడయా.
లోకాల చీకట్లు పోకార్చు రవిచంద్ర దీపాలు
    గగనాన త్రిప్పుచున్నాడయా.   ॥ఉన్నాడయా॥
లక్షలాదిగనున్న నక్షత్రములనెల్ల నేలరాల్పక
    మింటను నిల్పుచున్నాడయా.   ॥ఉన్నాడయా॥
ఈ ధారుణి చక్ర ఇరుసు లేకుండ ఎల్ల
    వేళల త్రిప్పుచున్నాడయా   ॥ఉన్నాడయా॥
జీవ బత్తేము లేక ప్రేతిలో మనకొరకు గాలితో
    సురిడీలు విసిరాడయా   ॥ఉన్నాడయా॥
ఆధారమే లేక అలరారుచున్నట్టి
    ఆకాశమును ఆపుచున్నాడయా   ॥ఉన్నాడయా॥
పొంగి పొరలుచు వచ్చి పృథ్విపై పడకుండ
    కడలి రాజు కాళ్లు ముడిచాడయా   ॥ఉన్నాడయా॥
ఉన్నాడయా దేవుడున్నాడయ కన్నులకు కన్పించకున్నాడయా
    కన్పించ కేమి చేస్తున్నాడయా
తెరచాటు తానుండి తెరముందు ప్రజనుంచి
    తైతక్క లాడించుచున్నాడయా   ॥ఉన్నాడయా॥

ఈ మంత్రాన్నే మీరు యీనాటి ఉపదేశముగా భావించి ఎక్కడికి పోయినా, ఎలాంటి పరిస్థితిలోనయినా 'ఉన్నాడు' 'ఉన్నాడు' అని లెంపలు కొట్టి చూటాలి. ఈ విశ్వాసాన్ని మీరు బలపరచుకుంటే లోకమంతా నిత్యకళ్యాణము పచ్చతోరణముగా కళకళలాడుతుంది. ఈ విధమైన ప్రచారము చేత పాపభీతి, దైవప్రీతి మనము అభివృద్ధిపరచుకుంటాము. ఎలాంటి సమస్యలు వచ్చినప్పటికిని దానిని ఎదుర్కొనే ధైర్యసాహసములు యీ ఉన్నాడయా అనే విశ్వాసము మనకు బ్రహ్మాస్త్రముగా మారుతుంది. ఏ రామ మంత్రము కంటె, ఏ కృష్ణ మంత్రము కంటె, ఏ శివ మంత్రము కంటె కూడను వున్నాడు అనే మంత్రమే చాలా బలమైన మంత్రము. అందికాకుండా ఎన్నిమంత్రములు చెప్పి ఏమి ప్రయోజనము లేదు. మంత్రశక్తి, యంత్రశక్తి కంటె చిత్తశుద్ధి ప్రధానమైనది. కనుక మన విశ్వాసము హృదయమునుండి ఆవిర్భవించాలి. అక్కడే వున్నాడు దైవము.

భగవద్గీతయందు భగవంతుడు దేహములో ఎక్కడ

221078613

వున్నాడనే సత్యాన్ని చక్కగా నిరూపిస్తూ వచ్చాడు. అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః. ఈ దేహాన్ని ఆశ్రయించి నేను వైశ్వానరుడుగా నీకడుపుయందే వుంటున్నానన్నాడు. నీకడుపుకు ఎట్టి పదార్థము వేస్తావో ఆపదార్థమును జీర్ణించి అదే సప్లై చేస్తుంది. కనుక చెడ్డ భావము కలిగిన పదార్థము నీ యొక్క జఠరాగ్నికి అందిస్తే అక్కడ నుంచి చెడ్డ ఫలితమే నీకందిస్తుంది. పవిత్రమైన భావములుకల పదార్థము నీయొక్క జఠరాగ్నికందిస్తే అక్కడ పవిత్రమైన ఫలితమునే నీకందిస్తుంది. కనుక అదృష్టమునకు దురదృష్టమునకు మన సంకల్పములే మూలకారణము. సంకల్పములనే బీజము నుండియే కర్మలనే ఫలము ఉద్భవిస్తున్నాయి. కర్మలనే బీజమునుండి అభ్యాసములనే ఫలములుద్భవిస్తున్నాయి. అభ్యాసములనే బీజమునుండి శీలము అనే ఫలము అందిస్తున్నాది. శీలము అనే బీజమునుండి అదృష్టమనే ఫలములు లభిస్తున్నాయి. కనుక మన యొక్క అదృష్టమునకు శీలమనే బీజము ఆధారము. శీలమనే ఫలమునకు మన అభ్యాసమే ఆధారము. ఈ అభ్యాసమునకు కర్మనే ఆధారము. ఈ కర్మకు మన సంకల్పములే మూలము. కనుక మన అదృష్టము, దురదృష్టము సంకల్పములపైనే ఆధారపడివుంటున్నాయి. కనుక మన సంకల్పములను సరైన రీతిగా అభివృద్ధి పరచుకోవాలి.

సంకల్పము యొక్క శాసనాన్ని చక్కగా గుర్తించటానికి ప్రయత్నించాలి. దాని పనులను మనము విశాలమైన హృదయముతో విచారించాలి. సంకల్పము వచ్చిన తక్షణమే మనము క్రియారూపము ధరించటము మంచిది కాదు. మంచిదా? చెడ్డదా? ఇది చేయ తగినదా, చేయ తగనిదా అనే విచారణ సలపాలి. దీనివలన సమాజమునకు గాని, నాకు గాని మంచి జరుగుతుందా లేక హాని జరుగుతుందా అని కూడను విచారించాలి. కనుక జీవితమంతయు కూడను మన అదృష్టము దురదృష్టము లనేవి మనసంకల్పములపైనే ఆధారపడివుందికాని యితరులు దీనికి కర్తలు కాదు, కారకులు కాదు. ఏదో మన బలహీనతవల్ల, వారివల్ల నాకిట్లా జరిగింది, వీరివల్ల యిట్లా జరిగిందని భ్రమిస్తుంటాము. మన సుఖములకు, దుఃఖములకు మన సంకల్పములే కారణము. మన బాధలకు, ఆనందములకు మన సంకల్పములే కారణము. కనుక సత్సంకల్పములను అభివృద్ధి పరచుకున్న మానవుడే యీ జగత్తునందు సర్వేశ్వరత్వమును అనుభవించటానికి అర్హుడవుతాడు.

కనుక యిట్టి దివ్యమైన విశ్వాసాన్ని బలపరచుకొనే నిమిత్తమై యీ పంచాక్షర నామాన్ని నిరంతరము దేవుడున్నాడయా ఉన్నాడయా దేవుడున్నాడయా యీ విధమైన మంత్రాన్ని వుచ్చరించాలి. బ్రహ్మవిత్ బ్రహ్మైవ భవతి. బ్రహ్మతత్వము

221078614

యెరిగినవాడు బ్రహ్మగామారిపోతాడు. కనుక వున్నాడు వున్నాడు అంటే తాదాత్మ్యభావాన్ని పొంది సాక్షాత్కారాన్ని అందుకుంటాడు. ఈ విశ్వాసమునకు ఎన్ని అంతరాయములు కలిగినప్పటికిని మనము వెనుకంజవేయక ముందంజ వేస్తూ పోవాలి. దీనివల్ల నిజమైన ఆత్మశక్తిని మనము సాధిస్తాము. ఆనందాన్ని అనుభవిస్తాము. దేశానికి ఆనందాన్ని అందిస్తాము. అంతేకానీ వున్నాడో లేడో, వున్నాడో లేడో యీ సంశయాత్మ వినశ్యతి. సంశయములతో జీవితమును నాశనము చేసుకొనకూడదు. ఈ సంశయమున్నవాడు సర్వవిధముల అధముడై పోతాడు. ఏ ఒక్క విషయమునకైననూ ఒక శక్తిని మనము అనుభవించాలి. ఈ ధైర్యసాహసములకు ఒక విధమైన నమ్మకమును పోషించుకోవాలి. నమ్మకము లేకపోతే దేనిని మనము అనుభవించలేము. కనుక నిత్యజీవితములో నమ్మకముతోనే మన జీవితాన్ని గడుపుతూ వస్తున్నాము. ఈనాడు యేదో ఒక యింటికి పునాది వేసి వచ్చే సంవత్సరము ఓపెనింగు చేసుకుంటామని నమ్మకమే లేకపోతే పునాదే వేయలేము. పొద్దున్న మనము సూటు, బూటు, హేటు అంతా వేసుకొని ఆఫీసుకి వెళ్ళిపోయి తిరిగి నేను సాయంకాలము యింటికి వస్తానో లేదో అనుకుంటే వాడు ఆఫీసుకే పోలేడు. ఒక బ్యాగును తీసుకొని మార్కెటుకి వెళ్ళి కూరగాయలు తీసుకొని రావాలనుకుంటే నేను కూరగాయలు తీసుకొని యింటికి వస్తానో లేదో అప్పటివరకు వుంటానో లేదో అంటే వాడు మార్కెట్ కే పోలేడు. కనుక యిట్టి చిన్న విషయములలోపల కూడను మనము యెంతో విశ్వాసముగా వుండటము చేత మనము యిన్ని కార్యములు సాధించగలుగుతున్నాము. విశ్వాసమే మన శ్వాసగా భావించాలి. విశ్వాసము లేకపోతే శ్వాసలేని జీవితమే. అన్ని విశ్వాసముల కంటె కూడను ఆత్మవిశ్వాసము చాలా ప్రధానమైనది. ఇట్టి ఆత్మ విశ్వాసము చేత మనము ముందంజ వెయ్యాలిగాని ఏమాత్రము కూడను వెనుకకు తిరుగకూడదు. కనుక యీనాటినుండి మీరు యీ దైవ విశ్వాసమును అభివృద్ధి పరచుకొని సమాజసేవలలో పాల్గొని తోటి మానవుల బాధలను కొంతవరకు పంచుకొని తగిన సమాజసేవలో మన జీవితమును అంకితము గావించాలని నేను ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా దివ్య ప్రసంగాన్ని విరమిస్తున్నాను. ఎవరికి సేవ చేసినా దైవానికి సేవ చేస్తున్నానని భావించండి.